## :: “శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం” ::

**:: రచన : డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ – 13.10.2021 ::**

**01.** పల్లవి : చంద్రప్రభ వాహనమున - చక్కనయ్య కనరో । ఉ - ।
పేంద్రుడై ఊరేగె - ప్రియ మాధవుడిదిగో ॥ ॥ చంద్రప్రభ ॥

**02.** అనుపల్లవి : కందువ కలువల రాయడు - కన్నులకింపైన ఱేడు ।
అందరి హృదయాల నిండ - ఆనందము పొంగించే ॥ ॥ చంద్రప్రభ ॥

**03.** చరణం : నవనీత చోరుడు - నగధర గోవిందుడు ।
భవరోగ వైద్యుడు - బాలకృష్ణుడు ।
నవరస పరిపూర్ణుడు - నందగోప రసికుడు ।
నవ నిధులను మనకీయగ - నలుదిక్కుల తిరుగుచు ॥ ॥ చంద్రప్రభ ॥

**04.** చరణం : చింతామణి మించిన - సౌదామిని కాంతుల ।
వెలిగేటి దేవుడు - వేద వేద్యుడు ।
వదనము విధు బింబమై - మధురోహల మూలమై ।
మది మదిలో కొలువుతీరి - మన మొక్కులు తీర్చుచు ॥ ॥ చంద్రప్రభ ॥

\- - -